TGTEL/26/A5513

# వార్త దీపిక

## ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడం ఆపాలి.. సీఎంకు హరీశ్‌రావు లేఖ

ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడం ఆపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ఆజామాబాద్‌లో రూ.500 కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కేవలం రూ.87 కోట్లకే కట్టబెడుతున్నారని ఆరోపించారు. రూ.87 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వ సంస్థ ఆయిల్‌ఫెడ్ సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రైవేట్ వ్యక్తులకే ఇస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. రేవంత్ సర్కారు రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా మారిపోయిందని విమర్శించారు.

ప్రచురణ : హైదరాబాద్ సంపుటి : 01 సంచిక: 54 31 సోమవారం ఆగస్టు 2026 వెల: 02

# ‘ఓలియ్ దరాజలీ దోస్తిలిక్’

## అవార్డును ప్రదానం చేసిన అధ్యక్షుడు మిర్జియోయెవ్

- ప్రధాని మోదీకి అత్యున్నత పౌర పురస్కారం ప్రదానం చేసిన ఉజ్బెకిస్థాన్
- 30కి పైగా అంతర్జాతీయ అవార్డులు అందుకున్న భారత నేతగా మోదీ రికార్డు
- తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు
- ఉజ్బెకిస్థాన్‌లో ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించిన ప్రధాని

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. మధ్య ఆసియా దేశమైన ఉజ్బెకిస్థాన్ తమ దేశ అత్యున్నత పురస్కారమైన ‘ఓలియ్ దరాజలీ దోస్తిలిక్’ ఆర్డర్‌తో ఆయన్ను సత్కరించింది. ఆదివారం తాష్కెంట్‌లో జరిగిన కార్యక్రమంలో ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ ఈ పురస్కారాన్ని మోదీకి ప్రదానం చేశారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది.ఈ పురస్కారంతో, ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న భారత నేతగా తఅత్యున్నత పురస్కారం ‘బింటాంగ్ ఆదిపుర్న’ను మోదీకి బహూకరించిన విషయం తెలిసిందే.రెండు ంఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, వి, ఉజ్బెకిస్థాన్‌ను యోగాతో అనుసంధానిస్తున్నందుకు అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. ‘ఉజ్బెకిస్థాన్ యోగాను ప్రేమిస్తోంది!’ అంటూ ఈ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో జరిగిన ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న ఆరుగురు క్రీడాకారులు కూడా ఈ ప్రదర్శనలో ఉండటం విశేషం.



# నా జీవితాన్ని నరకం చేశారు...

- ప్రధాని మోదీపై రుచికా సింగ్ సంచలన వీడియో
- ప్రధాని మోదీపై వ్యాఖ్యలతో మళ్లీ వార్తల్లోకి వచ్చిన రుచికా సింగ్
- నా జీవితాన్ని మోదీ నరకం చేశారంటూ కొత్త వీడియో విడుదల
- ఇటీవల సీజేపీ నిరసనల వేళ మోదీపైనా, ఆయన తల్లిపైనా తీవ్ర వ్యాఖ్యలు
- క్షమించమని కోరిన నోటితోనే.. ఇప్పుడు తగ్గేదే లేదంటున్న యువతి





ప్రధాని నరేంద్ర మోదీపై, ఆయన దివంగత తల్లిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసి దేశవ్యాప్తంగా తీవ్ర వివాదంలో చిక్కుకున్న రుచికా సింగ్ మళ్లీ వార్తల్లో నిలిచింది. కొద్ది వారాల క్రితం క్షమించమని వేడుకున్న ఆమె, ఇప్పుడు “నా జీవితాన్ని మోదీ నరకం చేశారు” అంటూ తీవ్ర ఆరోపణల.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ కొత్త వీడియోలోం దాచుకోవాల్సి వస్తోంది. ఓ 15 ఏళ్ల బాలికను చిత్రహింసలకు గురిచేశారు. ఇకపై నేను కోల్పోవడానికి ఏమీ లేదు” అని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రధానిని ‘పిరికివాడు’ అని సంబోధిస్తూ, తాను ఈ పోరాటంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది.

...మిగతా 2 లో...



## అది ఆర్ఎస్ఎస్ ఉపయోగించే పాత ట్రిక్: అసదుద్దీన్ ఒవైసీ

- మోహన్ భగవత్ వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్ ఆడే పాత నాటకమని విమర్శించిన ఒవైసీ
- ఆర్ఎస్ఎస్‌కు రెండు నాల్కల ధోరణి ఉంటుందని ఆరోపణ
- ముస్లింలు, క్రైస్తవులను అంతర్గత శత్రువులుగా చూశారన్న అసద్
- గోల్వాల్కర్, హెడ్గేవార్ రచనల గురించి ప్రస్తావించిన ఎంపీ
- యూసీసీ, మతమార్పిడి నిరోధక చట్టాల వెనుక ఆర్ఎస్ఎస్ భావజాలమేనని వ్యాఖ్య

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన తాజా వ్యాఖ్యలపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “భారత్‌లో ముస్లింలు ఉండకూడదని భావించేవాడు హిందువే కాదు” అని భగవత్ పేర్కొనడంపై ఒవైసీ స్పందిస్తూ.. ఇది ఆర్ఎస్ఎస్ ఉపయోగించే పాత ట్రిక్ అని, వారి ద్వంద్వ్వాయాలను పంచుకున్నారు.ఆర్ఎస్ఎస్‌కు రెండు రకాల మాటలు ఉంటాయని, ప్రపంచానికి ఒకటి, తమ సొంత సభ్యులకు మరొకటి చెబుతారని ఒవైసీ ఆరోపించారు. ముస్లింలు, ఇతర మైనారిటీల పట్ల వారి ప్రధాన సిద్ధాంతకర్తలు, రచయితలు ఏం చెప్పారో ఆర్ఎస్ ఎస్ ఎన్నడూ ఖండించలేదని గుర్తుచేశారు.

# మహేష్ కుమార్ మార్క్ ఎక్కువైయ్యిందనే టార్గెట్ చేశారా?

## పనిగట్టుకు పార్టీ పరువు తీస్తుంటే రేవంత్ మౌనం ఎందుకు?

ప్రసారమవుతున్న వరుస కథనాలు?రాష్ట్రరాజకీయా ల్లో దుమారం?

పీసీసీ చీఫ్ అధ్యక్షుడ్ని టార్గెట్ చేసింది ఎవరు?

గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అనే విమర్శలు?

మీడియాకథనాలతో బద్నాం చేయాలని చూస్తున్నారా?

బీరు బాటిళ్లకు, గోడకు ఊడుతున్న పెచ్చులకు

ఏం సంబంధం?

వండి వార్చిన కథనాలంటూ విమర్శలు?

పథకాలను గ్రామాల్లోకి తీసు కెళ్లడంలోవెనుకబడ్డారా?

పీసీసీ చీఫ్ మహేష్ కమార్ గౌడ్ , ఏఐసీసీ వ్యావహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజ్ లు ఓ వర్గం, సీఎం రేవంత్ టీమ్ మరో వర్గంగా విడిపోయి పార్టీలో అంతర్గత పోరు జరుగుతోందనే విమర్శలున్నాయి.

**వార్త దీపిక న్యూస్**

**మహేష్ కుమార్ మార్క్ ఎక్కువైయ్యిందనే టార్గెట్ చేశారా?**

తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు వ్యతిరేకంగా మీడియా ఛానెల్లో తాజాగా ప్రసారమవుతున్న వరుస కథనాలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అవునా? నిజమా? మా ఛానెల్ ల్లోనే, మా పార్టీ అధినేతకు వ్యతిరేకంగా ఈ వరుస కథనాలేంటి. పీసీసీ అధక్షుడ్ని టార్గెట్ చేయడం వెనుక ఎవరున్నారని తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో చర్చ జరుగుతోంది. తెలుగు శాటిలైట్ మీడియా ఛానెల్స్ లో ప్రభుత్వానికి అనుకూల వార్తలు ప్రసారం చేస్తుందనే విమర్శలున్న ఓ బడా ఛానెల్ లో తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు వ్యతిరేకంగా వరుస కథనాలు ప్రసారమవుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి, ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు ఆ పెద్ద ఛానెల్ దూరంగా ఉంటుంది. అన్నీ అనుకూల కథనాలే వస్తాయే తప్పా, కాంగ్రెస్ వ్యతిరేక, ప్రభుత్వ వ్యతిరేక, పాలనాపరమైన లోపాలు ఆరోపణల వార్తల విషయంలో ఆచీతూచీ అడుగులేస్తారనే వాదనలూ ఉన్నాయి. అయితే తాజాగా ఇవన్నీ బ్రేక్ చేస్తూ పీసీసీ అధ్యక్షుడిపై వ్యతిరేక వార్తలను నాన్ స్టాప్ గా ప్రసారం చేస్తూనే ఉన్నారు.

ఏఐసీసీ విశ్వాసం కోల్పోయిన అధ్యక్షుడు, క్యాడర్ ను కన్నెత్తి చూడని పీఠాధిపతి, అధ్వానంగా గాంధీభవన్. సారు కోసం ఇంద్రభవనం ఇలా వరుస కథనాలతో మహేష్ కుమార్ గౌడ్ ను బద్నాం చేయడం వెనుక పెద్ద కుట్ర నడుస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ ప్రెసిడెంట్ గా అధికారం చేపట్టి 20 నెలలు దాటింది. ఈ 20 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అనేక ఎన్నికల్లో విజయం సాధించింది. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 50శాతం పైగా సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. నిజామాబాద్ లో 5 మున్సిపాలిటీలు గెలిచింది. అత్యంత ప్రతీష్టాత్మకంగా తీసుకున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం గెలుపు జెండా



ఎగరేసింది. మరి ఇంతలా వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రాబల్యం చూపిస్తుంటే, మహేష్ కమార్ గౌడ్ అధక్షుడిగా ఎక్కడ విఫలమైయ్యారు. ఎందుకు ఈ వండి వార్చిన కథనాలంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

5ఓ

**బీరు బాటిళ్లకు, గోడకు ఊడుతున్న పెచ్చులకు ఏం సంబంధం?**

ప్రసారమవుతున్నట్లుగా గాంధీ భవన్ లో బీరు బాటిళ్లకు, గోడకు ఊడుతున్న పెచ్చులకు అధ్యక్షడికి ఏం సంబంధం అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మహేష్ కుమార్ గౌడ్ కు ముందు రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారు. అంతకు ముందు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ పదవిలో ఉన్నారు. అప్పుడూ గాంధీ భవన్ పరిస్థితి ఇలాగే ఉంది. కానీ ఇప్పుడు అన్నీ మహేష్ కుమార్ గౌడ్ ఖాతాలోనే వేయడం వెనుక పెద్ద ప్లానే ఉందనే వాదనలు



వినిపిస్తు న్నాయి.

ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటుందనే ఆరోపణ లున్నా ఆ బడా ఛానెల్ లో ఇట్లా టార్గెట్ కథనాలు రావడం వెనుక సీఎం రేవంత్ రెడ్డి ప్రమేయం సైతం ఉందనే వార్తలు సోషల్ మీడియాలో హల్ హచ్ చేస్తున్నాయి.

**పనిగట్టుకు పార్టీ పరువు తీస్తుంటే రేవంత్ మౌనం ఎందుకు?**

సీఎం పదవి దక్కిన తరువాత టీపీసీసీ విషయం లో రేవంత్ రెడ్డి ఆచీతూచి నిర్ణయం తీసుకున్నారని, తనకు అత్యంత నమ్మకస్తుడిగా ఉండే మహేష్ కుమార్ గౌడ్ కు టీపీసీసీ అధ్యక్షుడి పదవి దగ్గడంలో కీలక పాత్ర పోషించారనే వాదనలున్నాయి. ఇన్నాళ్లు అత్యంత సన్నిహితంగా ఉండే మహేష్ కుమార్ గౌడ్ పై ఇలా అనుకూల మీడియాలో వ్యతిరేక వార్తలు వస్తుంటే, పనిగట్టుకు మరీ పార్టీ పరువు తీస్తుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారనేవారు లేకపోలేదు.

రాష్ట్ర వ్యవహారాలు తనకు తెలియకుండా నేరుగా ఢీల్లీకి సమాచారం ఇస్తున్నాడని, బండి విషయంలోనూ పార్టీ పరువు పోయేలా వ్యవహరించారనేది హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లారని, ముఖ్యంగా ఇటీవల కాలంలో మహేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మళ్లీ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే, బీసీ అభ్యర్థి ఈసారి సీఎం అవుతారంటూ చేసిన వ్యాఖ్యలు రేవంత్ ఆగ్రహానికి కారణమయ్యాయనే వాదనలూ ఉన్నాయి. వీటికితోడు ఆ కథనాలు ప్రసారం చేస్తున్న మీడియా ఛానెల్ కు చెందిన బంధువుకు మహబూబాబాద్ డీసీసీ పదవి ఇవ్వలేదని కావాలనే టార్గెట్ చేశారనే ఆరోపణలున్నాయి.



**గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అనే విమర్శలు?**

తెలంగాణ కాంగ్రెస్ అంటే గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అనే విమర్శలు ఉండనే ఉన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కాస్త కట్టడి చేసినప్పటికీ , తాజాగా టీపీసీసీని ప్రభుత్వ అనుకూల మీడియా ఛానెల్ టార్గెట్ చేయడంతో మళ్లీ గ్రూపు రాజకీయాలు తెరపైకి వచ్చినట్లయ్యింది. ఇప్పటికే మహేష్ కమార్ గౌడ్, ఏఐసీసీ వ్యావహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నాటరాజ్ లు ఓ వర్గం, సీఎం రేవంత్ టీమ్ మరో వర్గంగా విడిపోయి పార్టీలో అంతర్గత పోరు జరుగుతోందనే వాదనలున్నాయి. వెలుగుమట్ల, హెచ్ సీయూ ల్యాండ్ విషయంలో రేవంత్ కు వ్యతిరేకంగా హైకమాండ్ నిర్ణయాలు తీసుకోవడం వెనుక మహేష్ హస్తం ఉందని అందుకే టీపీసీసీని టార్గెట్ చేస్తున్నారని వినిపిస్తోంది. మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అధికారం చేపట్టిన తరువాత పార్టీ కేడర్ ను కలుపుకు పోవడంలో విఫలమయ్యారనే విమర్శలున్నాయి.

**పథకాలను గ్రామాల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడ్డారా?**

ప్రభుత్వ పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా క్యాడర్ ద్వారా గ్రామాల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడ్డారనేవారు లేకపోలేదు. గాంధీ భవన్ కు వచ్చుడు తక్కువ, విదేశాలకు వెళ్లడం ఎక్కువ అనే ఆరోపణలున్నాయి. ఇలా వీటిలో కొంత వరకూ వాస్తవాలున్నప్పటికీ , టీపీసీసీ వల్లనే పార్టీ తిరిగి అధికారంలోకి రాదని, ప్రభుత్వ పనితీరే మళ్లీ గెలిపించాలా వద్దా అని డిసైడ్ చేస్తుందనేవారు లేకపోలేదు. ఇలా సాకులు కావాలంటే లక్షల్లో వెతకొచ్చు. వదిలేయాంటే అంతకు మించి ఉన్నా లైట్ తీసుకోవచ్చు అనేలా ప్రస్తుత తీరు కనిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే మహేష్ కుమార్ ను పొమ్మనలేక పొగపెట్టేశారనే వాదనలు వినిపిస్తున్నాయి.మహేష్ కుమార్ గౌడ్ స్పందిస్తూ తనపై మీడియాలో ప్రసారమవుతున్న కథనాలకు కార్యకర్తలు అధైర్య పడొద్దని, మీడియాను గౌరవించడం మన భాధ్యత, కాలం అన్నింటికీ సమాధానం చెబుతుందంటూ ప్రకటన విడుదల చేశారు.

TGTEL/26/A5513
వార్త దీపిక

# దేశవ్యాప్తంగా ముగిసిన నీట్ పీజీ-2026 పరీక్ష..

మొదటిపేజీ తరువాయి

పరీక్షల నిర్వహణ దేశవ్యాప్తంగా సజావుగా సాగినప్పటికీ, జైపూర్‌లోని ఒక కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో అక్కడ పరీక్ష రాస్తున్న 2,445 మంది అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రభావిత విద్యార్థుల కోసం సెప్టెంబర్ 5వ తేదీ మధ్యాహ్నం తిరిగి పరీక్ష నిర్వహించనున్నట్లు ఎన్‌బీఈఎంఎస్ స్పష్టం చేసింది. అభ్యర్థులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని, విద్యార్థులందరికీ సమాన అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని బోర్డు తెలిపింది. వారికి పరీక్షా కేంద్రం వివరాలు త్వరలోనే తెలియజేస్తామని హామీ ఇచ్చింది. పరీక్షల నిర్వహణను పకడ్బందీగా చేపట్టేందుకు ఎన్‌బీఈఎంఎస్ భారీ ఏర్పాట్లు చేసింది. దేశవ్యాప్తంగా 16 ప్రాంతీయ కమాండ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పరీక్షల తీరును పర్యవేక్షించేందుకు 2,527 మంది ఫ్యాకల్టీ సభ్యులను ఇండిపెండెంట్ అప్రైజర్లుగా నియమించారు. అదనంగా, 700 మందికి పైగా డీన్లు, డైరెక్టర్లు, సీనియర్ ప్రొఫెసర్లతో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దించారు. అన్ని పరీక్షా కేంద్రాలను లైవ్ సీసీటీవీ నిఘాలో ఉంచారు. వీటిని ఢిల్లీ ద్వారకలోని ఎన్‌బీఈఎంఎస్ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ సెంటర్ నుంచి నిరంతరం పర్యవేక్షించారు. ఈ రియల్-టైమ్ నిఘా కోసం ఎన్‌బీఈఎంఎస్, టీసీఎస్‌కు చెందిన 190 మంది సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం పనిచేసింది. పరీక్షల నిర్వహణ విజయవంతం కావడం వెనుక భాగస్వాములైన వైద్య సంస్థలు, ఫ్యాకల్టీ, భద్రతా ఏజెన్సీలు, టెక్నాలజీ బృందాల సమన్వయం ఉందని ఎన్‌బీఈఎంఎస్ పేర్కొంది. అభ్యర్థులు చూపిన సహనానికి, విశ్వాసానికి ధన్యవాదాలు తెలుపుతూ, పరీక్షల నిర్వహణలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరి కృషిని అభినందించింది.

# నా జీవితాన్ని నరకం చేశారు...

మొదటిపేజీ తరువాయి

కొద్ది వారాల క్రితం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్‌రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో రుచికా సింగ్.. ప్రధాని మోదీపై, ఆయన తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై నోయిడా పోలీసులు జూలై 29న జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, కేసును ఢిల్లీ పోలీసులకు బదిలీ చేశారు. అప్పట్లో తాను 15 ఏళ్ల బాలికనని, స్నేహితులతో కలిసి నిరసనకు వెళ్లి ఆవేశంలో అలా మాట్లాడానని, మోదీ క్షమించే వరకు క్షమాపణలు కోరుతూనే ఉంటానని మరో వీడియోలో ఆమె పేర్కొంది. ఈ వివాదంపై ప్రధాని మోదీ స్వయంగా స్పందించి, యువత పట్ల ఉదారంగా ఉండాలని సూచించడంతో, ఆమెపై కేసును ఉపసంహరించుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఇప్పుడు మళ్లీ ఆమె తిరుగుబాటు ధోరణితో మాట్లాడటం చర్చనీయాంశమైంది. కాగా, ఈ కొత్త వీడియో ఎక్కడ, ఎప్పుడు రికార్డ్ చేశారనే దానిపై స్పష్టత లేదు. వీడియోలో ఉన్నది నిజంగా రుచికా సింగేనా, ఆమె వయసు ఎంత అనే దానిపై కూడా అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు. ఈ వీడియో ప్రామాణికతను స్వతంత్రంగా ధృవీకరించలేదని, అందువల్ల దీనిలోని ఆరోపణలను కేవలం ఆరోపణలుగానే చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ కొత్త క్లిప్ సోషల్ మీడియాలో మరోసారి భిన్నాభిప్రాయాలకు దారితీసింది.

# నేపాల్‌లో మరో జల ప్రళయం.. మరో హై అలర్ట్ జారీ...

మొదటిపేజీ తరువాయి

ఇటీవలే హిమానీనదం విస్ఫోటనం కారణంగా తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న నేపాల్‌ను మరో ముప్పు భయపెడుతోంది. భోటే కోశి నదిలో నీటి ప్రవాహం ఆకస్మికంగా పెరగడంతో జాతీయ విపత్తు అవాయ తగ్గింపు, నిర్వహణ అథారిటీ (ఎన్‌డీఆర్ఆర్ఎంఏ) నేడు తీవ్ర వరద హెచ్చరికలు జారీ చేసింది. నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు, స్థానిక అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించింది. టిబెట్ సరిహద్దు సమీపంలో హిమాలయాల్లో హిమానీనదం కూలిపోవడంతో అనేక గ్రామాలు ధ్వంసమై, భారీ వరదలు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పెను విషాదం నుంచి కోలుకోకముందే ఇప్పుడు భోటే కోశి నది నుంచి మరో ప్రమాదం పొంచి ఉంది. "భోటే కోశి నదిలో వరద ప్రవాహం పెరిగిన శబ్దాలు వినిపించినట్టు రసువా జిల్లా పరిపాలన కార్యాలయానికి సమాచారం అందింది" అని ఎన్‌డీఆర్ఆర్ఎంఏ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ ద్వారా వెల్లడించింది. ఈ సమాచారం మేరకు రసువా, నువాకోట్, ధాదింగ్ జిల్లాల అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. నది చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తదుపరి సమాచారం అందిన వెంటనే మరిన్ని వివరాలు అందిస్తామని తెలిపింది. కొద్దిసేపటికే ఎన్‌డీఆర్ఆర్ఎంఏ మరో పోస్ట్ చేసింది. భోటే కోశిలో వరద ప్రవాహం మరింత పెరిగినట్లు నివేదికలు అందుతున్నాయని, అందువల్ల సహాయక చర్యల్లో పాల్గొంటున్న సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. "రసువాలోని భోటే కోశి నదిలో వరద ప్రవాహం మరింత పెరిగినట్లు తెలుస్తోంది. కాబట్టి రసువా, నువాకోట్, ధాదింగ్, చిత్వాన్ సహా ప్రభావిత ప్రాంతాలలో సహాయ, పునరావాస కార్యక్రమాలలో నిమగ్నమైన సిబ్బంది, నదీ తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని విజ్ఞప్తి చేసింది. ఈ ఆకస్మిక పరిణామంతో నేపాల్ అధికార యంత్రాంగం ఉలిక్కిపడింది. సహాయక బృందాలను అప్రమత్తం చేస్తూ, నష్టం జరగకుండా చర్యలు ముమ్మరం చేసింది.

# అది ఆర్‌ఎస్‌ఎస్ ఉపయోగించే పాత ట్రిక్: అసదుద్దీన్ ఒవైసీ

మొదటిపేజీ తరువాయి

ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకుడు హెడ్గేవార్, నాడు గాంధీజీ ప్రతిపాదించిన హిందూ-ముస్లిం ఐక్యతను వ్యతిరేకించడం వల్లే కాంగ్రెస్‌ను వీడారని ఒవైసీ పేర్కొన్నారు. అలాగే, మరో సిద్ధాంతకర్త గోల్వాల్కర్.. ముస్లింలు, క్రైస్తవులను దేశానికి 'అంతర్గత ముప్పు'గా అభివర్ణించారని ఆయన తన పోస్టులో ప్రస్తావించారు. గుజరాత్‌లో ముస్లింలపై జరిగిన దాడులను కూడా ఒవైసీ గుర్తుచేశారు. ఆర్‌ఎస్‌ఎస్ ముసుగు పాలనలోనే ఆ దారుణాలు జరిగాయని ఆరోపించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ), క్రైస్తవులను లక్ష్యంగా చేసుకున్న మతమార్పిడి నిరోధక చట్టాలు, యూఏపీఏ వంటి కఠిన చట్టాల దుర్వినియోగం వెనుక ఆర్‌ఎస్‌ఎస్ భావజాలమే ఉందని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో, సావర్కర్, హెడ్గేవార్, గోల్వాల్కర్ వంటి వారి విషపూరిత రచనలలోని కొన్ని భాగాలను భగవత్ బహిరంగంగా చదివి వినిపించాలని, ఆ తర్వాత ఆర్‌ఎస్‌ఎస్ నిజస్వరూపంపై ప్రజలే ఓ నిర్ణయానికి వస్తారని ఒవైసీ సవాల్ విసిరారు.

# తుమ్మిడిహట్టి బ్యారేజీ...

## మహారాష్ట్ర అంగీకారమే లక్ష్యమన్న మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీని నిర్మిస్తే, ఎలాంటి భారీ లిఫ్టుల అవసరం లేకుండానే సుమారు 80 టీఎంసీల ప్రాణహిత జలాలను గ్రావిటీ ద్వారా సహజ సిద్ధంగా సుందిళ్ల బ్యారేజీకి తరలించవచ్చని మంత్రి వివరించారు. ఈ సమావేశంలో అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, చట్టపరమైన అంశాలపై సమగ్రంగా చర్చించారు. బ్యారేజీ నిర్మాణం వల్ల చేకూరే ప్రయోజనాలు, మహారాష్ట్రలో ముంపు ప్రభావం, గ్రావిటీ ద్వారా నీటి తరలింపునకు ఉన్న సాధ్యాసాధ్యాలపై విస్తృతంగా సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం నిరంతరం జరిపిన సంప్రదింపుల ఫలితంగానే, కేంద్రం చొరవతో ఇరు రాష్ట్రాల మధ్య అధికారిక చర్చలు ప్రారంభం కావడం ఒక సానుకూల పరిణామమని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఏఐ టెక్నాలజీతో జెండావందనం.. కరీంనగర్ బాల మేధావికి ఈటల అభినందనలు

కరీంనగర్ జిల్లా బాలుడి అద్భుత ఆవిష్కరణ

ఏఐ, మొబైల్ ఆధారిత ఫ్లాగ్ హోస్టింగ్ సిస్టమ్ రూపకల్పన

13 ఏళ్ల శ్రీ సృష్టి సాయిని ప్రశంసించిన ఎంపీ ఈటల రాజేందర్

ప్రధాని మోదీ వల్లే దేశంలో డిజిటల్ విప్లవం సాధ్యమైందన్న ఈటల

విద్యార్థులు ఏఐ, కోడింగ్ నైపుణ్యాలు నేర్చుకోవాలని పిలుపు

కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన 13 ఏళ్ల బాల మేధావి శ్రీ సృష్టి సాయి సాంకేతిక ప్రతిభపై మల్కాజిగిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ప్రశంసల వర్షం కురిపించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సహాయంతో మొబైల్ ద్వారా నియంత్రించే వైఫై ఆధారిత ఫ్లాగ్ హోస్టింగ్ (జెండా వందనం) సిస్టమ్‌ను రూపొందించిన సృష్టి సాయిని ఆయన అభినందించారు. చిన్న వయసులోనే సాంకేతికతపై పట్టు సాధించి అద్భుత ఆవిష్కరణ చేసిన ఆ బాలుడు ఎందరికో ఆదర్శమని కొనియాడారు. ఈ విషయంపై ఈటల రాజేందర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "శ్రీ సృష్టి సాయి ప్రదర్శించిన సాంకేతిక ప్రతిభ అభినందనీయం. ఈ పిన్న వయసులోనే అతని ఆవిష్కరణ గర్వకారణం" అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'డిజిటల్ ఇండియా' దార్శనికతతో దేశం ముందుకు దూసుకెళ్తోందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ వంటి రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం వల్లే సృష్టి సాయి వంటి యువ ప్రతిభావంతులు వెలుగులోకి వస్తున్నారని అభిప్రాయపడ్డారు. మోదీ ప్రోత్సాహంతో భారత్ నేడు కేవలం టెక్నాలజీని వినియోగించే దేశంగా కాకుండా, కొత్త టెక్నాలజీలను సృష్టించే గ్లోబల్ హబ్‌గా మారుతోందని ఈటల అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నేటి విద్యార్థులు సంప్రదాయ చదువులతో పాటు ఏఐ, కోడింగ్ వంటి ఆధునిక నైపుణ్యాలను అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీ సృష్టి సాయి భవిష్యత్తులో మరిన్ని గొప్ప ఆవిష్కరణలు చేయాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు తన పోస్టులో ఈటల రాజేందర్ పేర్కొన్నారు.



# జెండాను కాలితో తన్నుతూ ఖలిస్థానీల కండకావరం.. కేంద్రమంత్రి వార్నింగ్

న్యూయార్క్‌లో ఖలిస్థానీ మద్దతుదారుల దుశ్చర్య

భారత జాతీయ పతాకాన్ని కాలితో తొక్కిన ఆందోళనకారులు

ఘటనపై తీవ్రంగా స్పందించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

దేశాన్ని, జెండాను అవమానిస్తే సహించేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు

అమెరికాలో ఖలిస్థానీ మద్దతు దారులు మరోసారి రెచ్చిపోయారు. భారత జాతీయ పతాకాన్ని దారు ణంగా అవమానించారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వారికి గట్టి హెచ్చరిక జారీ చేశారు. దేశాన్ని, జాతీయ జెండాను అవమానిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళ్తే, న్యూయార్క్‌లో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ పాల్గొన్న ఓ కార్యక్రమం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. అక్కడికి చేరుకున్న కొందరు ఖలిస్థానీ సానుభూతిపరులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో వారు భారత జాతీయ జెండాను కిందపడేసి, కాళ్లతో తొక్కారు. అంతటితో ఆగకుండా జెండాను చించివేస్తూ దురుసుగా ప్రవర్తించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వీడియోలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా స్పందించారు. ఖలిస్థానీలకు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. "మీకు ఆర్‌ఎస్‌ఎస్‌ను, బీజేపీని, కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే స్వేచ్ఛ ఉంది. కానీ మన దేశాన్ని అవమానించవద్దు. జాతీయ జెండాను అగౌరవపరచవద్దు. అది మీకు చాలా ప్రమాదకరం" అని ఆయన తన పోస్టులో స్పష్టం చేశారువిదేశీ గడ్డపై భారత జాతీయ పతాకానికి జరిగిన ఈ అవమానంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. దేశ గౌరవానికి భంగం కలిగించే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని కేంద్రం ఈ హెచ్చరిక ద్వారా తేల్చిచెప్పినట్టయింది.



# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి.. అసలు విషయం చెప్పిన మహేశ్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

పార్టీలోని నాయకుల అసంతృప్తిపై మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ ఒక మహాసముద్రం లాంటిది. ఇక్కడ నాయకులకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది. అయితే, అదే సమయంలో పార్టీ క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యం" అని పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చామని, అయితే కొన్ని రాజకీయ సమీకరణాల కారణంగా ఆలస్యం జరిగిందని వివరించారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఓపిక చాలా అవసరమని ఆయన సూచించారు. మంత్రులు కొండా సురేఖ, చిన్నారెడ్డి వంటి నేతల విషయంలో నెలకొన్న వివాదాలపై అడిగినప్పుడు, ఆ అంశాలను పార్టీ అధిష్ఠానం చూసుకుంటోందని మహేశ్ గౌడ్ తెలిపారు. పార్టీలో ఏవైనా భేదాభిప్రాయాలు ఉంటే వాటిని కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుంటామని, సమన్వయంతో ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలలో పార్టీలోని సమస్యలన్నీ పూర్తిగా పరిష్కారమవుతాయని, నాయకుల అసంతృప్తి తొలగిపోతుందని, నామినేటెడ్ పదవుల భర్తీ కూడా పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు. మహేశ్ గౌడ్ చేసిన ఈ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణపై చర్చ ఊపందుకుంది. సెప్టెంబర్‌లో జరగబోయే కేబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి బెర్త్ ఖాయమనే ఊహాగానాలు బలపడ్డాయి.



TGTEL/26/A5513
వార్త దీపిక

# అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపూ లేదా?







**అనుమతులు లేకుండానే వెంచర్లు.. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు**

**ఫిర్యాదులు.. వార్తా కథనాలు వచ్చినా చర్యలేవీ లేవంటున్న ప్రజలు**

**అధికారుల నిర్లక్ష్యమా? రాజకీయ అండదండలా? సమగ్ర విచారణకు డిమాండ్**

కొండాపూర్, ఆగస్టు 30, వార్త దీపిక న్యూస్ :

కొండాపూర్ మండలంలోని పలు గ్రామ పంచాయతీల పరిధిలో అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేని వెంచర్లు, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. ముఖ్యంగా మల్కాపూర్ , మల్లేపల్లి, మన్సాన్‌పల్లి, మునిదేవునిపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో ప్రభుత్వ నిబంధనలు, పంచాయతీ అనుమతులు, చెల్లించాల్సిన రుసుములు, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని పక్కనపెట్టి నిర్మాణాలు సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### అనుమతికి మించి నిర్మాణాలు.. నిబంధనలకు నీళ్లొదిలారా?

కొన్ని ప్రాంతాల్లో అనుమతులు తీసుకున్న నిర్మాణాలకు మించి అదనపు అంతస్తులు, ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లు, లేఅవుట్లకు అవసరమైన అనుమతులు, పంచాయతీ నిబంధనలను పాటించకుండా కార్యకలాపాలు సాగుతున్నాయనే ఫిర్యాదులు ఉన్నాయి.

### వెంచర్ల ఏర్పాటులో నిబంధనలు ఎక్కడ?

ప్రైవేట్ వెంచర్ల ఏర్పాటు విషయంలో సంబంధిత శాఖల అనుమతులు, లేఅవుట్ నిబంధనలు, రహదారులు, ఓపెన్ స్పేస్, ఇతర మౌలిక వసతుల అంశాలను పరిశీలించాల్సి ఉన్నప్పటికీ.. కొన్ని చోట్ల అవేమీ పట్టించుకోకుండా వెంచర్లు ఏర్పాటవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో భవిష్యత్‌లో ప్లాట్లు కొనుగోలు చేసే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ఫిర్యాదులు చేస్తున్నా.. చర్యలు ఎక్కడ?

అక్రమ నిర్మాణాలపై గ్రామ పంచాయతీ కార్యదర్శుల నుంచి జిల్లా పంచాయతీ అధికారుల వరకు ఫిర్యాదులు చేసినట్లు పలువురు స్థానికులు చెబుతున్నారు. పత్రికల్లో కథనాలు ప్రచురితమైనా, ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా అక్రమ నిర్మాణాలను నిలిపివేసిన లేదా అక్రమ వెంచర్లపై కఠిన చర్యలు తీసుకున్న ఉదాహరణలు కనిపించడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు.

### అధికారుల హస్తమా? రాజకీయ అండదండలా?

అక్రమ నిర్మాణాలు నిరంతరం కొనసాగుతున్న నేపథ్యంలో వాటి వెనుక అధికారుల నిర్లక్ష్యం ఉందా? లేక రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయా? అనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల అధికారిక వివరణలు వెలువడాల్సి ఉంది.

### కలెక్టర్ దృష్టి సారించాలి

గ్రామ పంచాయతీల పరిధిలో జరుగుతున్న నిర్మాణాలు, వెంచర్లపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర విచారణ చేపట్టి, అనుమతులు లేకుండా నిర్మించిన నిర్మాణాలు, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటైన వెంచర్లు, అనుమతులకు మించి చేపట్టిన నిర్మాణాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన పంచాయతీ ఆదాయాన్ని నష్టపరిచే విధంగా వ్యవహరించినట్లు తేలితే బాధ్యులైన అధికారులు, సంబంధిత వ్యక్తులపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడుతుందా? అక్రమ వెంచర్లపై కొరడా ఝుళిపిస్తారా? జిల్లా యంత్రాంగం విచారణకు ఆదేశిస్తుందా? జిల్లా స్థాయి అధికారులు ఏలా స్పందిస్తారో అప్పటి వరకు వేచి చూడాల్సిందే..

## పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

జహీరాబాద్ ఆగస్టు 30, వార్త దీపిక న్యూస్ :

జహీరాబాద్ పట్టణం ఎన్ కన్వెన్షన్, రాజా ప్యాలెస్, ఝరసంఘం మండల కేంద్రంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఆశీర్వదించారు. అనంతరం దత్తగిరి కాలనీ లో జరిగిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఁ బసవ ఫంక్షన్ హాల్ లో జరిగిన శుభకార్యాల్లో పాల్గొన్నారు. ఆయన వెంటమండల పార్టీ వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ,ప్రభు పటేల్, వివిధ గ్రామాల సర్పంచ్ లు మాజి సర్పంచ్ లు మాజి ఎంపీటీసీ లు , నాయకులు కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.





## ఘనంగా హజరత్ షేక్ షబుద్దీన్ 676 వ ఉర్సు ఉత్సవాలు

జహీరాబాద్, ఆగస్టు 30, వార్త దీపిక న్యూస్ :

మండలంలోని శేఖపూర్ గ్రామంలో అత్యంత అట్టహసంగా నిర్వహిస్తున్న హజ్రత్ షేక్ షహాబుద్దీన్ షహీద్ (676వ ఉర్స్-ఏ-షరీఫ్) ఈ కార్యక్రమానికి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ హాజరయ్యారు. అనంతరం దర్గాను సందర్శించి చదర్ సమర్పించి, మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దర్గా నిర్వాహకులు, ముస్లిం మత పెద్దలు, స్థానిక నాయకులు భక్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉర్స్-ఏ-షరీఫ్ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య సోదరభావం, ఐక్యత, శాంతి, సామరస్యాన్ని పెంపొందిస్తాయని, భిన్నత్వంలో ఏకత్వానికి నిలయాలు మరియు ఇంత పెద్దఎతున్న జాతర నిర్వహిస్తున్న నిర్వాహకులకు షేకాపూర్ ప్రజలందరికీ ఉర్సు-ఏ-షరీఫ్ శు భాకాంక్షలు తెలిపారు. శేఖపూర్ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అధిక నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం శేఖపూర్ గ్రామ సర్పంచ్, దర్గా కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ శంషోద్దీన్ ఇంచార్జ్ బృందానికి మెహెరుమ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు హుగ్గెల్లి రాములు, పవన్ రాథోడ్, పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు మాక్సూద్ అహ్మద్, మాజీ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు, మాజీ వైస్ చైర్మన్ ఖాజ, సర్పంచ్ మొహమ్మద్ చేష్మోద్దీన్, కౌన్సిలర్ మహేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు జె జె జావీద్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.





# చంద్రబాబు, లోకేష్ పవన్ కళ్యాణ్ ట్యాక్స్ తో ఆక్వా రైతులు అప్పులపాలు.

**రాష్ట్రంలో తీవ్ర సంక్షోభంలో ఆక్వా రంగం**

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డి రఘురామ్ నాయుడు**

వార్త దీపిక న్యూస్ :

కూటమి ప్రభుత్వం జీవో 169, జీవో 57 తీసుకొచ్చి ఆక్వా రైతులను మభ్యపెడుతుందని అప్పడా మాజీ వైస్ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు మండిపడ్డారు. స్థానిక సవిత్రుపేటలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫీడ్ రేట్లు ఫిబ్రవరిలో నాలుగు రూపాయలిచ్చి రూ 12 రూపాయలు పెంచారని దుయ్యబట్టారు. ఇప్పుడు ఏకంగా రూ 14 రూపాయలు పెంచాలని చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పడా చైర్మన్ గా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఫీడ్ రేటు రూ 4 తగ్గించమంటే తాము తగ్గించేది లేదని ఫీడ్ కంపెనీలు రూ 2 మాత్రమే తగ్గించాయని దీనివెనుకున్న ఆంతర్యమేమిటో పెరుమాళ్ళకే ఎరుక అన్నారు. రైతు సంఘాల ముసుగులో కొంతమంది పార్టీలకు కొమ్ము కాస్తు రైతులను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. కేజీకి రూ14 నుంచి రూ15 రూపాయలు పెంచడం అంటే క్వింటాకు రూ15 వేలు పెరుగుతుందని, ఇటువంటి దారుణ పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదన్నారు. కూటమి ప్రభుత్వం అప్పడా చట్టాన్ని పట్టించుకోకుండా తులు 80 పైసలు పెంచుతున్నట్లు ప్రకటన చేసిందని రాష్ట్రంలో ఫీడ్ కంపెనీలు ఏకంగా రూ14 రూపాయలు ఎలా పెంచుతారని ప్రశ్నించారు. ఫీడ్ ధరలు వారానికి, నెలకోసారి పెంచుకుంటూ పోతే ఆక్వా రంగం మరింత సంక్షోభంలో కురుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆక్వా రైతులు తమ కష్టాలను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెప్పుకోవడంతో ఆయన భీమవరంలో పర్యటించి రైతులకు అండగా నిలిచారన్నారు. జగన్మోహన్ రెడ్డి పర్యటనతో రొయ్యల ధరలు పెరిగాయని రైతులే చెబుతున్నారని తెలిపారు. 169 జీవో పేరుతో ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని చెప్పారు. విద్యుత్ రాయితీ పొందేందుకు 0.90 నుంచి 0.95 వరకు పవర్ ఫ్యాక్టర్ ఉండాలని మెలిక పెట్టారన్నారు. పాలకొల్లులో మంత్రులు సమావేశం పెట్టి ఆక్వా రైతులకు ఏదో మంచి చేసినట్టు 57 జీవోపై హడావిడి చేశారన్నారు. 57 జీవో లో ఏముంది 0.90 నుంచి 0.95 వరకు పవర్ ఫ్యాక్టర్ ఉంటేనే యూనిటీకి రూపాయినర రాయితీ వర్తిస్తుందని అందులో స్పష్టంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో సుమారు రెండు లక్షల హెక్టార్లలో ఆక్వా సాగు జరుగుతుందని తెలిపారు. సాధారణంగా హెక్టార్ కి 50 హెచ్ పి కెపాసిటర్ ఏర్పాటు చేయాలంటే రూ 70 వేల వరకు ఖర్చు చేయాల్సివస్తుందని, అంటే 2 లక్షల ఎకరాలకు రూ 1400 కోట్లు వరకు రైతులపై భారం పడే




అవకాశాలున్నాయని చెప్పారు. చంద్రబాబుకు ఫీడ్ కంపెనీలు ఇవ్వాల్సిన ముడుపులు ఇచ్చేసరికి ఆయన నోరు మెదపడం లేదని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో ఫీడ్ ధర రెండు రూపాయల 50 పైసలు పెంచితేనే జే ట్యాక్స్ అని గగ్గోలు పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో మొదటిసారి కేజీకి ఫీడ్ ధర రూ14 రూపాయలు ఇప్పుడు మరో రూ 14 రూపాయలు పెంచుతున్నారన్నారు. కేజీకి రూ 28 రూపాయలు భారం పడుతుందని ఇది ఏ ట్యాక్స్ చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ ట్యాక్స్ కాదా అని రఘురాం నాయుడు ప్రశ్నించారు. రాష్ట్రంలో 975 కిలోమీటర్ల ఉన్న తీర ప్రాంతంలో ఉన్న ఆక్వా రైతులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోషానిచ్చారు. రైతుల సమస్యలను మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి౦ ఉందన్నారు. ఆక్వా ఫీడ్ ధరల పెంపు అనేది ఫీడ్ కంపెనీల జేబులు నింపే కార్యక్రమమనివిమర్శించారు. 40 ఏళ్ల రాజకీయ అనుభం ఉన్న చంద్రబాబు అప్పాడా చట్టం తీసుకురాలేదంటే రైతులపై ఆయనకున్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందంటూ ఎద్దేవాచేశారు. ప్రస్తుతం పెంచుతున్న ఫీడ్ ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పవర్ ఫ్యాక్టరీ కోసం తెచ్చిన 169,59 జీవోల గురించి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. ఆక్వా జోన్ తో సంబంధం లేకుండా రూపాయినర పవర్ సబ్సిడీ ఇస్తామని మీరు హామీ ఇచ్చారా లేదా అని ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ మంత్రి గొడ్డలి పార్టీ అంటూ అనవసర వాగుడు వాగుతున్నారని, మీదే వెన్నుపోటు పార్టీ అంటూ ఎద్దేవాచేశారు. వెన్నుపోటుకి పేటెంట్స్ అండ్ రైట్స్ మీరేనంటూ చురకలంటించారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆక్వా రంగానికి అండగా నిలిచారన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ ట్యాక్స్ తో ఆక్వా రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారని ఆరోపించారు.

## దేవాలయంలో కొనసాగుతున్న అఖండ భజన..

వార్త దీపిక న్యూస్ :

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా అఖండ దీపారాధన, మరియు భజన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రావణమాసంలో ప్రతి సంవత్సరం స్వామివారి ఆలయంలో 41 రోజులపాటు అఖండ దీపారాధన పెట్టడం అనావాతిగా వస్తున్నది అని అర్చకులు తెలిపారు. దీపారాధన భజన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. దీనిలో భాగంగానే శ్రావణమాసం సందర్భంగా ఆదివారం రాత్రి ఆలయంలో శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకరణ వంటి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి . ఆలయంలో అఖండ దీపారాధన వెలిగించరు.భజన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు , భజన బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టోలిచౌకిలో 'జెలాస్టా స్కిన్ & హెయిర్ క్లినిక్' ప్రారంభం

## చర్మం, జుట్టు సంరక్షణకు ఆధునిక సేవలు అందించడమే లక్ష్యం

వార్త దీపిక న్యూస్ : :

నగరంలోని టోలిచౌకి ప్రాంత ప్రజలకు చర్మం, జుట్టు సంరక్షణకు సంబంధించిన సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో 'జెలాస్టా స్కిన్ & హెయిర్ క్లినిక్' నూతనంగా ప్రారంభమైంది. టోలిచౌకి సమీపంలో ని లిబర్టీ ప్లాజా, 3వ అంతస్తు, కార్యాలయం నం. 307లో ఈ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. మొహమ్మద్ అన్వర్, డి.ఎం.ఎల్.టి. ఆధ్వర్యంలో క్లినిక్ కార్యకలాపాలు ప్రారంభమైనట్లు ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికలో పేర్కొన్నారు.ప్రస్తుత కాలంలో చర్మ సంబంధిత సమస్యలు, జుట్టు రాలడం, జుట్టు సంరక్షణ తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. జీవనశైలి మార్పులు, కాలుష్యం, ఒత్తిడి, ఆహారపు అలవాట్లు వంటి కారణాలతో చర్మం, జుట్టుకు సంబంధించిన సమస్యలు ఎదుర్కొంటున్న వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో నాణ్యమైన సేవలు అందుబాటులో ఉండటం అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో టోలిచౌకిలో జెలాస్టా స్కిన్ & హెయిర్ క్లినిక్ ఏర్పాటుతో స్థానిక ప్రజలకు చర్మం, జుట్టు సంరక్షణకు సంబంధించిన సంప్రదింపులు, అవసరమైన సేవలను ఒకే వేదికపై పొందేందుకు అవకాశం ఏర్పడనుంది. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా సరైన మార్గదర్శకత్వం, సమస్యను గుర్తించి తగిన నిపుణుల సలహాతో ముందుకు వెళ్లడం చర్మం, జుట్టు ఆరోగ్యానికి ముఖ్యమని వైద్య రంగ నిపుణులు సూచిస్తున్నారు.క్లినిక్ ప్రారంభోత్సవం సందర్భంగా "బ్యూటిఫుల్ స్కిన్, హెల్తీ హెయిర్ కాన్ఫిడెంట్ యు" అనే సందేశాన్ని నిర్వాహకులు ముందుకు తీసుకొచ్చారు. చర్మం, జుట్టు ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచుతూ, అవసరమైన వారికి తగిన సేవలను అందించాలనే లక్ష్యంతో క్లినిక్‌ను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు.జెలాస్టా స్కిన్ & హెయిర్ క్లినిక్ చిరునామా:







లిబర్టీ ప్లాజా, 3వ అంతస్తు, రూమ్ నం. 307, శ్రీ చైతన్య అకాడమీ సమీపంలో, టోలిచౌకి, హైదరాబాద్--500008. అపాయింట్‌మెంట్ల కోసం 9640915123 నంబర్‌ను సంప్రదించవచ్చు.చర్మం లేదా జుట్టుకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు స్వయంగా చికిత్స చేసుకోవడం కంటే, సమస్య తీవ్రతను బట్టి అర్హత కలిగిన వైద్య నిపుణుల సలహా తీసుకోవడం, అవసరమైన పరీక్షలు చేయించుకుని తగిన చికిత్స పొందడం అత్యంత ముఖ్యమని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొత్తగా ప్రారంభమైన జెలాస్టా క్లినిక్ కూడా స్థానిక ప్రజలకు చర్మం, జుట్టు సంరక్షణపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన సేవలను అందించడంలో కీలకంగా నిలవాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు.

# ఇంటింటికీ కూటమి అభివృద్ధి - ప్రజల ముంగిట ఎమ్మెల్యే సౌమ్య'

## - నందిగామ నియోజకవర్గంలో జోరుగా 'డోర్ టూ డోర్' కార్యక్రమం

## - - ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారమే మా ధ్యేయం: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

వార్త దీపిక న్యూస్ :

ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామంలో కూటమి నేతలతో కలిసి ఆమె డోర్ టు డోర్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో నందిగామ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ఆమె తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ ప్రభుత్వ ప్రగతిని వివరించారు. నియోజకవర్గంలో ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో ఒక్కొక్కటిగా చేపడుతూ ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. రెండేళ్లలో పూర్తి చేసిన పనులతో పాటు భవిష్యత్తులో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ఆమె ప్రజలకు పూర్తి అవగాహన కల్పించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృ ద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ పారదర్శక పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నందిగామ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఒక్కరోజులో అన్నీ పూర్తి చేస్తామని చెప్పడం కాకుండా, క్షేత్రస్థాయి అవసరాలను గుర్తించి ప్రాధాన్యతను బట్టి ప్రతి సమస్యకూ శాశ్వత పరిష్కారం చూపుతూ ముందుకు సాగుతున్నామని ఆమె వివరించారు. ప్రజల ఆశీస్సులతో నందిగామ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, స్థానిక కూటమి నాయకులు మరియు పెద్ద ఎత్తున గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# బెజ్జూరు మండల తుడుం దెబ్బ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

## ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి జిల్లా ప్రధాన కార్యదర్శి నైతం సాయినాథ్..

వార్త దీపిక న్యూస్ :

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ బెజ్జూరు మండల కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ నైతం సాయినాథ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బెజ్జూరు మండల కేంద్రంలోని కొమురం భీమ్ కమ్యూనిటీ భవన్‌లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బెజ్జూరు మండలంలోని వివిధ గ్రామాల ఆదివాసీ నాయకులు హాజరై మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తుడుం దెబ్బ బెజ్జూరు మండల కమిటీ గౌరవ అధ్యక్షులు: సిడాం సకారం.అధ్యక్షులు: కొరత తిరుపతి ఉపాధ్యక్షులు: తలంది బిక్షపతి.ప్రధాన కార్యదర్శి: సడ్మెక రమేష్.ప్రచార కార్యదర్శి: వేలాది నారాయణ.కార్యదర్శులు: నారాయణ, ఆత్రం సాయి,నైతం సత్తయ్య, ఏనుక శంకర్ ఆదివాసీ విద్యార్థి సంఘం మండల కమిటీ మండల అధ్యక్షులు: తొర్రేం ప్రశాంత్.ప్రధాన కార్యదర్శి: సడ్మెక మధుకర్.ఉపాధ్యక్షులు: తొర్రేం వినోద్.పై కమిటీ సభ్యులందరినీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి సోయాం చిన్నయ్య,ఆదివాసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి తొర్రేం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.చట్టాలు కాగితాలకే పరిమితం కాకుండా అమలు కావాలిఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నైతం సాయినాథ్ మాట్లాడుతూ, రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన హక్కులు, చట్టాలు మరియు రక్షణలు సమర్థవంతంగా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జీవో 3, పీసా చట్టం వంటి కీలకమైన చట్టాలు, నిబంధనలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు కావాలి. ఆదివాసీల కోసం రాజ్యాంగం అనేక హక్కులు, రక్షణలు కల్పించినప్పటికీ వాటి ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందడం లేదు" అని అన్నారు.గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రభుత్వ విద్యా ఫలాలు అందక అనేకమంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని తెలిపారు. జీవో 3 రద్దు కావడం వల్ల ఆదివాసీ యువతకు తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు.అదేవిధంగా అటవీ హక్కుల చట్టం కింద హక్కు పత్రాలు పొందిన ఆదివాసీ రైతులు సైతం అటవీ శాఖకు సంబంధించిన అనేక సమస్యలు, అవాంతరాలను ఎదుర్కొంటున్నారని అన్నారు.పీసా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. పీసా చట్టం (గ్రాజుగూరా) సమర్థవంతంగా అమలు చేసినట్లయితే గ్రామ సభలకు మరింత అధికారం లభిస్తుందని, గ్రామ సభ తీర్మానాల ద్వారా ఆదివాసీ గ్రామాల హక్కులు, సహజ వనరులు మరియు స్థానిక ప్రయోజనాలను కాపాడుకునే అవకాశం ఉంటుందని




సాయినాథ్ తెలిపారు.మన హక్కుల గురించి ప్రతి ఆదివాసీ సోదరుడు, సోదరి అవగాహన కలిగి ఉండాలి. మన హక్కులు, చట్టాలు, రాజ్యాంగ రక్షణలపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది" అని అన్నారు.ఐక్య పోరాటంతోనే హక్కుల సాధన ఆదివాసీ సమాజం తమ హక్కుల కోసం ఐకమత్యంతో పోరాడాల్సిన అవసరం ఉందని సాయినాథ్ పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో మన హక్కులు, భూములు, అడవులు, సహజ వనరులు మరియు మన ఉనికిని కాపాడుకోవాలంటే మనమంతా కలిసికట్టుగా పోరాడాలి. ఐక్యతతోనే మన హక్కులను సాధించగలం.ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఎల్లప్పుడూ ఆదివాసీ, గిరిజన సోదరులకు అండగా నిలుస్తుంది. ప్రతి సమస్యపై ప్రజలతో కలిసి పోరాటం చేస్తుంది అని ఆయన అన్నారు.బెజ్జూరు మండలంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు గ్రామస్థాయిలో ఆదివాసీల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని, హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.జల్--జంగల్--జమీన్ హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# వివాహా, శుభకార్యాలలో ప్రజా ప్రతినిధులు..!

మునిపల్లి, ఆగస్టు 30, వార్త దీపిక న్యూస్ :

మండలంలో జరిగిన పలు వివాహా శుభ కార్యాలకు స్థానిక మండల నాయకులతో కలిసి మునిపల్లి తాజా మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్ ఆదివారం మునిపల్లి, సదాసిపేట, సంగారెడ్డిలో జరిగిన వివాహా, వివిధ శుభకార్యాలలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొని ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సెప్టెంబర్ 1న "పెన్షన్ విద్రోహ దినం" విజయవంతం చేయాలి

వార్త దీపిక న్యూస్ : :

కొత్త పెన్షన్ విధానం సిపిఎస్(కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం)ను రద్దు చేసి ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించే పాత పెన్షన్ విధానం(ఓపిఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీని "పెన్షన్ విద్రోహ దినం"గా పాటించి నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని టీజీఈ జెఎసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ సంఘం వెంకట పుల్లయ్య ఉద్యోగులు గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్లకు పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని జిల్లా కార్యాలయంలో టీజీఈ జెఎసి భాగస్వామ్య సంఘాల ప్రతినిధులతో జిల్లా జేఏసీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ సంఘం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1వ తేదీ నుండి నియమితులైన ఉద్యోగులకు అమలు చేస్తున్న సిపిఎస్ విధానంలో భవిష్యత్తుకు తగిన సామాజిక భద్రత లేదని అన్నారు. ఉద్యోగుల భవిష్యత్తు కుటుంబాల ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకుని సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.సెప్టెంబర్ 1వ తేదీన ఉద్యోగులు గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై మధ్యాహ్న భోజన విరామ సమయంలో తమ తమ కార్యాలయాలు పని ప్రదేశాల వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని ఆయన కోరారు.పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఉపాధ్యాయులు సిబ్బంది అంగన్వాడీ టీచర్లు ఆయాలు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొని నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.మండల హెడ్‌క్వార్టర్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్లు తహసీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు.సమావేశంలో భాగస్వామ్య సంఘాల నాయకులు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజు, జేఏసీ నాయకులు విజయలక్ష్మి, ఎస్. వెంకటేశ్వర్లు, వెస్లీ, డి.వెంకటేశ్వర్లు, శ్రీనివాస రావు, బి.రవి, సరియా, శ్రీరాములు, మోహన్, నాగు నాయక్, బండి వెంకటేశ్వర్లు, రమేష్, నాగేశ్వరరావు, మూర్తి, రాజు, ఉష తదితరులు పాల్గొన్నారు.




# నేటి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

## పురపాలక సంఘ కమిషనర్ ఏసుబాబు

వార్త దీపిక న్యూస్ :

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాడేపల్లి గూడెం పురపాలక సంఘ కార్యాల యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మాన్ని ఈ సోమవారం రద్దు చేశామని కమిషనర్ ఎం.ఏసుబాబు ఆదివారం తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా సోమవారం నిర్వహించాల్సిన ప్ర జా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్ర మం రద్దు కావడంతో పురపాలక సంఘ కార్యాలయంలో కూడా రద్దు చేశామని తెలిపారు. ఈ విషయాన్ని తాడేపల్లిగూడెం పట్టణ ప్రజలు గమనించి సహకరిం చాలని పురపాలక సంఘం కమిషనర్ కోరారు.

